## కొండపోచమ్మ జాతరకు రావాలి


ఆహ్వాన పత్రిక అందజేస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, జనవరి 20 (ప్రభాతవార్త):** తీగుల్‌నర్సాపూర్ సమీపాన వెలసిన శ్రీకొండపోచమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఈనెల 23 నుండి ప్రారంభం అవుతున్నందున ఈ కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి తన్నీరు హరీష్‌రావును ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ మోహన్‌రెడ్డిలు శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. జాతర ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని మంత్రి తెలిపినట్లు వారు పేర్కొన్నారు. అలాగే మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని సైతం కలిసి ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆలయ బోర్డు సభ్యులు కనకయ్య, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, జానకిరాములు, సిబ్బంది వెంకట్‌రెడ్డి, చాట్లపల్లి ఉపసర్పంచ్ సయ్యద్ అజాం ఉన్నారు.




## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చింతా ప్రభాకర్


అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 20, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని 19, 31, 32 వార్డుల్లో మొత్తం రూ. 5 కోట్ల 40 లక్షలతో అభివృద్ధి పను లకు మున్సిపల్ చైర్‌పర్సన్‌తో కలిసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ వార్డుల్లో పర్యటించి రోడ్డు నిర్మాణ పనుల ను పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో వార్డు ప్రజలు భాగస్వామ్యం ఉండాలని రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించదని సంబంధిత కాంట్రాక్ట ర్‌కు సూచించారు. హైదరాబాద్ నగరంతో సమా నంగా సంగారెడ్డి పట్టణం అభివృద్ధి చెందుతుంది.


కో ఆపరేటివ్ చైర్మెన్‌ను సన్మానిస్తున్న జిల్లా బృందం సభ్యులు

## కేరళలో పర్యటించిన మెదక్ డిసిసిబి బృందం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 20, ప్రభాతవార్త:** కో ఆపరేటిప్ బ్యాంకు సేవలను రైతులకు చేరువచేయడానికి కేరళ రాష్ట్రం చేపడుతున్న విధివిధానాలను అధ్యాయనం చేయడానికి, ఉమ్మడి మెదక్‌జిల్లా డిసిసిబి పాలకవర్గం సభ్యుల బృందం శుక్రవారం కేరళ రాష్ట్రంలో పర్యటించింది. ఉమ్మడి మెదక్‌జిల్లా డిసిసిబి అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పట్నం మానిక్యంల ఆధ్వర్యంలోని బృందం ఆ రాష్ట్రంలో చేపడుతున్న కార్యక్రమాలు, రైతులకు బ్యాంకులు అందిస్తున్న సేవలు ఏవిధంగా అందుతున్నాయి. వీటి వల్ల రైతులు ఎలాంటి ప్రయోజనాలు పొందుతున్నారు. తదితర విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆ రాష్ట్ర కో ఆపరేటివ్ చైర్మెన్ సంబంధిత అధికారులతో జిల్లా బృందం సభ్యులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా కేరళ రాష్ట్ర కో ఆపరేటివ్ చైర్మెన్‌ను, ఉమ్మడి మెదక్‌జిల్లా డిసిసిబి అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పట్నం మానిక్యం, ఇతర సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్స్, డిస్టిక్ కో ఆపరేటివ్ ఆఫీసర్స్, ఇతర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## షుగర్ కేన్ బ్రిడ్డింగ్ ఇన్సిస్టిట్యూట్‌ను పరిశీలించిన సిడిసి బృందం


కోయంబత్తూర్‌లోని ఐసిఏఆర్ షుగర్ కేన్ బ్రీడింగ్ ఇన్సిస్టిట్యూట్‌ను పరిశీలిస్తున్న సిడిసి బృందం

**పుల్కల్, జనవరి 20, ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్‌లో గల ఐసిఏఆర్ షుగర్ కేన్ బ్రీడింగ్ ఇన్స్‌స్టిట్యూట్‌ను శుక్రవారం సంగారెడ్డి జిల్లా గణపతి షుగర్ కర్మాగారం రైతులు, చెరుకు మండలి (సిడిసి) బృంధం బాధ్యులు సందర్శించారు. ఇన్సిస్టిట్యూట్‌లో చెరుకు రకాల ప్రింటిర్ ఏరియాస్, ట్రాన్స్ఫర్ ఆఫ్ టెక్నాలజీ, పేస్ట్ మేనేజ్‌మెంట, దిస్ ఈజ్ మేనేజ్మెంట్, క్రాప్ మేనేజ్‌మెంట్, సీడ్ ప్రొడక్షన్, షుగర్ కేన్ బ్రీడింగ్, జెనెటిక్ రిసోర్సస్, రీసెర్చ్ సెంటర్టెస్, షుగర్ కేన్ సీనరివ్, షుగర్‌కేన్ వెరైటీస్, కో-ఆల్లీడన వెరైటీస్, షుగర్ కేన్ వ్యూస్ వంటివి ఇన్స్‌స్టిట్యూట్ వారు వివరించినట్లు వారు పేర్కొన్నారు. ఇన్సిస్టిట్యూట్‌ను సందర్శించిన వారిలో సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, డైరెక్టర్ జైపాల్ నాయక్, ఏరియా మేనేజర్ మాణిక్‌రెడ్డి, రైతులు సాయన్న, మోహన్‌రెడ్డి, శంకర్‌గౌడ్, అనంతరావు కుల్‌కర్ణి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నారాయణరెడ్డి, శశికాంత్, రాఘవేందర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, జగన్నాథ్ జాదవ్, అంజిరెడ్డి, వెంకటరామిరెడ్డి, హోగ్యానాయక్, వీరప్ప, మొగులయ్య, చంద్రశేఖర్, సురేష్ నాయక్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లబంగారం వద్దు-మిర్చి పంటే ముద్దు

### -15ఏండ్ల తర్వాత తిరిగి మిర్చి పంట సాగు


మండలంలో మర్చి పంటను సాగు చేస్తున్న దృశ్యం

**పుల్కల్, జనవరి 20, ప్రభాతవార్త:** ఆ మండల రైతులు గత 15 సంవత్సరాల క్రితం మిర్చి పంటను అధికంగా పండించేవారు. తెల్లబంగారం పత్తి పంటపై మక్కువతో రైతులు మిర్చి పంటను పక్కకు పెట్టి పత్తి పంటను సాగు చేయడం ప్రారంభించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గతం ప్రతి గ్రామంలో రైతులు మిర్చి పంటను ప్రధాన పంటగా సాగు చేస్తూ వచ్చారు. అప్పుడప్పుడే పత్తి పంట సాగుచేయడం మొదలుపెట్టిన రైతులు లాభాలు అధికంగా వస్తున్నాయని రైతులు మిర్చి పంటను సాగు చేయడం పక్కన పెట్టేసి పత్తి పంటను సాగు చేయడం ఆరంభించారు. పత్తి పంట సాగు మొదట్లో ఆశాజనకంగా ఉన్నా ప్రకృతి వాతావరణం, పెట్టుబడులు, దిగుబడి, మార్కెట్‌లో ధర లేకపోవడం లాంటి కారణాలతో రైతులకు తెల్లబంగారంపై మక్కువ తగ్గిందని చెప్పవచ్చు. ఈసారి ఉమ్మడి మండలంలోని పుల్కల్‌తో పాటు చౌటకూరు మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు గాటెక్కించే మిర్చి పంటను సాగు చేసుకుంటున్నారు. పత్తి పంట కంటే మర్చి పంట దిగుబడి అధికంగా వస్తోందని రైతు దూడ దుర్గయ్య తెలిపారు.

## జాతీయస్థాయిలో రాణించి తెలంగాణకు పేరు తేవాలి

### జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఫక్రొద్దీన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి ఎంపికైనా క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో రాణించి రాష్ట్రానికి పేరు తేవాలని జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎం.డి.ఫక్రొద్దీన్ సూచించారు. జనవరి 22 నుంచి 26 జనవరి వరకు విశాఖపట్నం జిల్లా అనకపల్లిలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులకు శుక్రవారం జిల్లా కేంద్రంలో మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజుతో కలిసి క్రీడాకారులకు క్రీడ దుస్తులను పంపిణీ చేశారు. జిల్లాను రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు క్రీడ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో అన్ని క్రీడలకు అనుకూలంగా సకల సౌకర్యాలు ఉన్నాయన్నారు. టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు కాటం శ్రీనివాస్, కార్యదర్శి రాజ్‌కుమార్, పీడీ ప్రవీణ్, వెంకటేష్ పాల్గొన్నారు.


క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న ఫక్రొద్దీన్

## ఏడుపాయలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

### అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులకు సూచనలు


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**మెదక్ అర్బన్, జనవరి20 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయల వనదుర్గా భవాని మాత దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. ఏడుపాయ జాతర సన్నాహక ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రమేష్, డీఎస్పీ సైదులుతో కలిసి సమీక్షిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఫిబ్రవరి 18వ తేదీ నుండి మూడు రోజుల పాటు జరిగే జాతరకు జిల్లా నలుమూలల నుండే గాక పొరుగు జిల్లాల నుండి 8 లక్షలకు పైగా భక్తులు అవకాశం ఉందని అన్నారు. ఫిబ్రవరి 18న మహా శివరాత్రి, 19న బండ్లు తిరుగుట, 20న రథోత్సవం ఉంటుందని, అందుకనుగుణంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లపై ఆర్డీవో, డీఎస్పీ, సంబంధిత అధికారులు ప్రాథమికంగా ఏడుపాయలను సందర్శించి కార్యాచరణ రూపొందించి ఈ నెల 24 లోగా నివేదిక అందజేయాలని సూచించారు. జాతరకు పోతంశెట్టిపల్లి, నాగసాన్‌పల్లి ప్రాంతాల ద్వారా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్‌కు ఇబ్బందులు కలగకుండా చూడడంతో పాటు నీటి ప్రమాద ప్రాంతాలను గుర్తించి గట్టి పోలీసు బందోబస్తు, బ్యారికేడింగ్, సీసీ కెమెరాలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీసు, ఆర్ అండ్ బి, నీటి పారుదల శాఖల అధికారులకు సూచించారు. జాతరకు నాలుగు రోజుల నుండి సింగూరు నుండి ఘనపూర్ ఆయకట్టుకు రూ.45 టీఎంసీల నీటిని విడుదల చేయాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా మంచి నీటి కుళాయిలు, ట్యాంకర్లు, స్నానాలు చేయడానికి షవర్లు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు గదులు, శౌచాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 5 ప్రాథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేస్తూ మందులతో పాటు అత్యవసరంగా రెండు 108 అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చేందుకు వీలుగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అవసరమైన ఫీడర్లు ఏర్పాఉ చేయాలన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా చూడాలని ఆబ్కారీ శాఖాధికారికి సూచించారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, పాండల్స్, పూలతో ఆలయాన్ని అలంకరించాలని ఆలయ ఈవోకు సూచించారు. త్వరలో ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమాలకు తుదిరూపు ఇస్తామని ప్రతిమ సింగ్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో శైలేష్, డీఆర్‌డీవో శ్రీనివాస్, ఆర్డీవో సాయిరాం, నీటి పారుదల అధికారి శ్రీనివాస్‌రావు, డీపీవో సాయిబాబ, ట్రాన్స్‌కో ఎస్ఈ జానకిరామ్, దేవాదాయ సహాయ కమీషనర్ సుధాకర్, కార్య నిర్వహణాధికారి సార శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు రజాక్, విజయశేఖర్ రెడ్డి, సుధాకర్, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాల పరిశీలించిన కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు


నిజాంపేటలో కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టరు డాక్టరు శరత్


సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**నారాయణఖేడ్, జనవరి 20 ప్రభాతవార్త:** కంటి వెలుగు శిబిరంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైన సరే కఠిన చర్యలు తప్పవని సంగారెడ్డి జిల్లా కలెక్టరు డాక్టరు శరత్ అన్నారు. శుక్రవారం నిజాంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు డాక్టరు శరత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఎ.ఎన్.ఎం.లు ప్రజలకు సహకరించి కంటి వెలుగు శిబిరానికి వచ్చిన వారికి వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. నిజాంపేటలో కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేయగా ఇక్కడ డాక్టర్లు ప్రజలకు అందిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం సేవలు చాలా బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, కళ్ల అద్దాలు వెంటనే పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కంటి వైద్య రోగులకు కళ్ల అద్దాలను కలెక్టరు పంపిణీ చేశారు. అదనపు కలెక్టరు రాజర్షిషా, డిఎం. అండ్‌హెచ్ఓ డాక్టరు గాయత్రీదేవి, నారాయణఖేడ్ ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ రాజేశ్వర్, డాక్టర్లు సుశీల్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ రాహుల్‌చౌహన్, నిజాంపేట గ్రామ సర్పంచ్ జగదీశ్వర్‌చారీ, వెలుగు ఏపీఎం టిక్యానాయక్, ఎంపీపీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, జట్ల భాస్కర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి : కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**జగదేవ్‌పూర్, జనవరి 20 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సందర్శించారు. శిబిరంలో ప్రజలకు సరైన సౌకర్యాలు ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించి శిబిరానికి వచ్చే ప్రజలకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయాలని కిందిస్థాయి సిబ్బందికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, స్థానిక సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సత్యం, ప్రజలు పాల్గొన్నారు.

### కంటి వెలుగును పకడ్బంధీగా అమలు చేస్తున్నాం

**కొల్చారం, జనవరి20 ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. శుక్రవారం కొల్చారం మండల పరిధిలోని సీతారాం తండాలో నిర్వహిస్తున్న కంటి వెలుగు ఉచిత వైద్య శిబిరాన్ని అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు వైద్య శిబిరంలో ఏర్పాట్లను పరిశీలించారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ సీతారాం తండాలో గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరంలో 400 మంది ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వైద్య సిబ్బందికి గ్రామ పంచాయతీ నుండి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్ నాయక్, ఎంపీడీవో గంగుల గణేష్‌రెడ్డి, సర్పంచి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


కంటి పరీక్షల సరళిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్


రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఆంజనేయులుగౌడ్

## పేద రైతుల భూములను గుంజుకొని పొట్టలు కొడుతున్న ప్రభుత్వం

### న్యాయం జరిగే వరకు రింగ్ రోడ్డుకు భూములివ్వం

### టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజేయులుగౌడ్

**నర్సాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:** రీజినల్ రింగ్‌రోడ్డు కోసం పేద రైతుల భూములు గుంజుకొని ఆ రైతుల పొట్టలు కొట్టడానికిగాను ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ పేద రైతులకు న్యాయం జరిగే వరకు రింగ్ రోడ్డుకు భూములివ్వమని కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రింగ్‌రోడ్డులో భూములు కోల్పోతున్న రైతుల గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ రింగ్‌రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి కెసి. గ్రేస్‌బాయికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ రీజినల్ రింగ్‌రోడ్డు కోసం భూసేకరణ ముందు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి పరిహారం ఎంత ఇచ్చెది, లేదా భూమికి బదులు భూమి ఇస్తామని హామీలు ఇవ్వకుండా ఏకంగా భూముల వద్దకు వచ్చి సర్వేలు నిర్వహించడం పట్ల ఆంజనేయులుగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత వరకు రైతుల భూములు పోకుండా ప్రభుత్వ భూముల్లోనుండి రింగ్‌రోడ్డు సర్వేల నిర్వహించాలని ఉన్నప్పటికి అవకాశం ఉన్న అవి పాటించకుండా గ్రామాల్లో నుంచి ,చెరువుల మధ్య నుంచి, చెరువుల పారకం భూముల నుంచి ఇండ్ల దగ్గర నుంచి సర్వేలు నిర్వహించి పేదల పాలిట శాపంగా తయారయిందని అన్నారు అర ఎకరం, ఎకరం భూములు కల్గి ఉండి వాటినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న పేద ప్రజల పొట్టకొట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎవరి కోసం ఈ రోడ్డు వేస్తుందని ఆయన ప్రశ్నించారు. రింగ్‌రోడ్డులో కొన్ని గ్రామాల్లో అధికార పార్టీ నాయకుల భూములు పోకుండా అలైన్మెంట్‌ను మార్పులు చేశారని టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ భూములను కాపాడటం కోసం తమ ప్రాణాలైన వదులు కుంటామని రైతులు తెగేసి చెబుతున్నారు. ఈ మేరకు రైతులకు న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్, సోమన్నగారి భూమాగౌడ్, గుడ్డి నిరంజన్‌గౌడ్, ఎస్, కృష్ణాగౌడ్, సత్యనారాయణగౌడ్, కుర్మ రాజు, గుడ్డి దశరథగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గుడ్డి మల్లేషం, నాగభూషణం, నక్క ప్రభాకర్, నక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడకన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు

**మెదక్ అర్బన్, జనవరి20 ప్రభాతవార్త:** నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు నత్త నడకన సాగుతుండడం పట్ల జిల్లా కలెక్టర్ హరీష్ ఏజెన్సీ నిర్వాహకులు, ఆర్ అండ్ బి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ నిర్మాణ పనుల ప్రగతిని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, డీఎఫ్‌వోతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో కలెక్టరేట్ నిర్మాణాలు పూర్తయి ప్రారంభమవుతున్నా, ఎక్కడా లేని విధంగా మన జిల్లాలో నిర్మాణ పనులు నత్త నడకన ఇంకా కొనసాగుతుండడం పట్ల తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ అంతా కలియతిరిగి ఇంకా అక్క డక్కడ అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, వాటర్ సంప్‌కు వెంటనే నీటి కనెక్షన్ ఇవ్వాలని మున్సిపల్ కమీష నర్‌ను ఆదేశించారు. అంతర్గత సీసీ రోడ్లు నాణ్యతతో వేయాలని, ప్రహరీ గోడ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఆహ్లాద వాతావరణం కనిపించేలా పచ్చదనం, చక్కటి నీడ కల్పించేలా మొక్కలు ఇప్పటి నుండే నాటవలసిందిగా జిల్లా అటవీ అధికారికి సూచించారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈఈ శ్యామ్ సుందర్, డిప్యూటీ ఈఈ వెంకటేశం, ఏఈ రియాజ్, జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్, ఏజెన్సీ ప్రాజెక్ట్ మేనేజర్ రాజేష్ ఉన్నారు.


నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ హరీష్

## ఆయిల్‌ఫామ్ సాగులో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ


జడ్పీ స్థాయి సంఘం సమావేశంలో మాట్లాడుతున్న రోజాశర్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ఆయిల్ ఫామ్ పంట సాగు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి సంబంధితశాఖ అధికారులు రైతులను ప్రోత్సహించాలని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 2,3,4వ స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు వస్తాయని..రైతులు అయిల్‌ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అయిల్‌ఫామ్ పంటల కోసం డీడీలు చెల్లించిన రైతులకు త్వరగా మొక్కలు పంపిణీ చేయాలన్నారు. రైతులకు ఎరువులు, పొద్దుతిరుగుడు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మిరుదొడ్డి మండల ఎంఎల్ఎస్ కేంద్రం నుంచి ఇటీవల రేషన్ బియ్యం అక్రమంగా తరలించారని బియ్యం తరలింపు అ నోట ఈ నోట బయటకు పొక్కడంతో తిరిగి అట్టి బియ్యాన్ని మళ్లి ఎంఎల్ఎస్ కేంద్రానికి తీసుకవచ్చారని అ బియ్యాన్ని అక్రమంగా తరలించడానికి ప్రయత్నం చేసిన సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిఎస్ఓ హరీష్‌ను చైర్మన్ అదేశించారు. బియ్యం అక్రమంగా తరలించడానికి కారణం ఎవరని చైర్మన్ డిఎస్ఓను ప్రశ్నించగా అయన తడబడుతూ విచారణకు అక్బర్‌పేట-భూంపల్లి తహాశీల్దార్‌ను విచారణ అధికారిగా నియమించామని తెలిపారు. సిఎం, మంత్రి స్వంత జిల్లాలో రేషన్ బియ్యం అక్రమంగా తరలించే వారిపై కఠినంగా వ్యవహారించాలన్నారు. సిఎం, మంత్రి జిల్లాలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతుంటే జిల్లాకే చెడ్డపేరు వస్తుందని మండిపడ్డారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులు ఎవరో తనకు నివేదిక ఇవ్వాలని డిఎస్ఓను అదేశించారు. పాల ధర లీటర్‌కు అదనంగా నాలుగు రూపాయాలు పెంచడం జరిగిందని దీంతో పాడి రైతులకు లబ్ది చేకురూతుందన్నారు. జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలవుతున్నారని గంజాయిని పూర్తిగా అరికట్టడానికి ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లాను తిరిగి మరో మారు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపడానికి విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ది పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకరావాలన్నారు. అంతకు ముందు ఇటీవల హత్యకు గురైన జడ్పీటిసి సభ్యులు శెట్టి మల్లేశం చిత్ర పటానికి పూలమాలలు వేసి సభ్యులు నివాళులర్పించారు. సమావేశాల్లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుమతి, సభ్యులు శ్రీహరిగౌడ్, సుకూరి లక్ష్మీ, శ్యామలనాగరాజు, పంగ మల్లేశం, గిరికొండల్‌రెడ్డి, వివిశాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హజ్రత్ సయ్యద్ దర్గాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## కల్బేమల్‌లో దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, జనవరి 20, ప్రభాతవార్త:** మండలంలోని కల్బేమల్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ నవాజుద్దీన్ బాబా దర్గాను ఎమ్మెల్యే మాణిక్‌రావు శుక్రవారం దర్శించుకున్నారు. గ్రామంలోని దర్గా వద్ద సందల్ ఖురేషి మహిల్ల కార్యక్రమం కొనసాగుతోంది. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను దర్గా కమిటి బాధ్యులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలుకగా ఎమ్మెల్యే దర్గాకు దట్టీని కిప్ప ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కమిటి బాధ్యులు సన్మానించారు. గ్రామ సర్పంచ్ మహిపాల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, నాయకులు మహ్మద్ తన్వీర్, పాండురంగారెడ్డి, షేఖ్ ఫరీద్, సయ్యద్ మోహినోద్దిన్, తుక్కారెడ్డి, అబ్దుల్ రహీమ్, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

## మెటల్‌కుంటను పరిశీలించిన డిఎల్‌పిఓ

**న్యాల్‌కల్, జనవరి 20, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామాన్ని శుక్రవారం డిఎల్‌పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డిలు పరిశీలించారు. గ్రామానికి చేరుకున్న అధికారులు గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలోని నర్సరీని పల్లె ప్రకృతి వనాన్ని, వైకుంఠధామాన్ని, గ్రామంలోని ఆయా వార్డులను పరిశీలించారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికి అప్పుడు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు, పంచాయితీ కార్యదర్శి నితిన్‌లకు సూచించారు. గ్రామ స్థులకు పంచాయితీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని, గ్రామం లోని ఇంటి పన్నులను వంద శాతం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

## నేడు మనూర్‌లో చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం

**మనూర్, నాగల్‌గిద్ద, జనవరి 20, ప్రభాతవార్త:** ఈ నెల 21వ తారీఖున మండల కేంద్రమైన మనూర్‌లో చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు టిపిసిసి సభ్యులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు శంకరయ్య స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవాచారిలు వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. మనూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి జహీరాబాద్ మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్ సౌజన్యంతో చిన్ని పిల్లలకు వైద్య నిపుణులు డాక్టర్ గిరిజ శెట్కార్ ఆధ్వర్యంలో శిబిరం కొనసాగుతుందన్నారు. శిబిరాన్ని గ్రామస్థులతో పాటు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## న్యాయవాదుల పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి టౌన్, జనవరి 20, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ న్యాయవాదుల పాకెట్ క్యాలెండర్-2023ను శుక్రవారం పట్టణంలోని జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్, రషీద్ మాట్లాడుతూ పాకెట్ క్యాలెండర్‌లో కోర్డు విధులకు సంబంధించిన పని రోజుల వివరాలు, కోర్టుకు సెలువు రోజుల వివరాలు ఉంటాయన్నారు. పాకెట్ క్యాలెండర్‌లో న్యాయవాదులు తమ జేబుల్లో పెట్టుకునే అవకాశం ఉందన్నారు. న్యాయవాదులు ఐక్యమత్యాన్ని చాటుతూ సంఘటితాన్ని చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం కోసం న్యాయవాదులు సంఘటితమై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను మెప్పించే దిశగా ముందుకు పోదామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్, సతీష్, ఖలెద్, ఆదిల్, శ్రీను, రవి, సుభాష్, బాలు, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పండరిపూర్‌కు భక్తుల పాదయాత్ర

**నాగల్‌గిద్ద, జనవరి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్ద నుంచి శుక్రవారం గ్రామానికి చెందిన భక్తులు మహారాష్ట్రలోని పండరిపూర్ ఆలయాన్ని దర్శించుకునేందుకు పాదయాత్రగా భక్తులు పయనమయ్యారు. పాదయాత్రగా వెళుతున్న భక్తులకు నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి కొంత దూరం నడిచి భక్తులకు వీడ్కోలు పలికారు. పండరిపూర్‌లో నిర్వహించే దిండి కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రతి సంవత్సరం భక్తులు పాదయాత్రగా వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం గ్రామ భక్తులు గ్రామంలోని ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పండరినాథుడిని స్మరిస్తూ పాదయత్ర ప్రారంభించారు.

## పిఎస్‌బి ఎరువులు వాడుదాం
## భూసారాన్ని కాపాడుకుందాం : ఏడిఎ



రైతులకు పిఎస్‌బిపై అవగాహన కల్పిస్తున్న అరుణ

**పుల్కల్, జనవరి 20, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలో చౌటకూర్ గ్రామంలో రైతు జాఫర్ వరి పొలాన్ని వ్యవసాయ అధికారిని అరుణ పరిశీలించారు. వ్యవసాయ భూముల్లో బాస్వరము మోతాదు అధికంగా ఉందని, అందుకు ఫాస్ఫరస్ సాబబులైజింగ్ బ్యాక్టీరి యా (పిఎస్‌బి) ని వాడకంతో భూమి సారవంతంగా మారుతుందని ఏడిఎ వివరించారు. భూమిలో భాస్వరము మోతాదు అధికంగా ఉండటంతో భూమిలో వేసిన భాస్వరపు ఎరువులు భూమిలో గట్టిగా అయి మొక్కకు అందుబాటులో ఉండటం లేదని, అందుకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. జీవన ఎరువుల వినియోగంతో భూమికి ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని, ఫలితంగా పంటల దిగుబడులు పెరుగుతాయన్నారు. రైతులు మల్లిఖార్జున్‌గౌడ్, కొల్కురిమౌలయ్య, మణే లింగమయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్,జనవరి 20, ప్రభాతవార్త** బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ప్రజాహిత పౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాగి చంద్రం కుమారుడు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఆనంతరం కొత్తపల్లిలో అప్పుల బాధతో ఇటీవల మృతి చెందిన లాలు కుటుంబ సభ్యులను పరామర్శించి 8 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, కొత్తపల్లి ఉప సర్పంచ్ ఎక్కల మల్లేశం, నాయకులు స్వామి, ఆంజనే యు లు, యాదగిరి, రాజానర్సు, ప్రశాంత్, ప్రవీణ్, నవీన్, రామకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# కంటి వెలుగు శిబిరాల తనిఖీ



న్యాల్‌కల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాజర్షిషా దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌ను శుక్రవారం అదనపు కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి రికార్డులను పరిశీలించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు అందచేస్తున్న సేవలపై ఆరా తీశారు. శిబిరంలో రోగులకు వైద్యులు అందచేస్తున్న సేవలను ప్రజలను, వైద్య సిబ్బందిని అడగితెలుసుకు న్నారు. కంటి వెలుగు శిబిరాలను గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి 10లో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షల్లో మంచి ర్యాంకుల్లో ఉత్తీర్ణులయ్యేందుకు ఏ మేరకు ప్రణాళికలు రూపొందించుకున్నది విద్యార్థులను అడగితెలుసుకున్నారు. పాఠశాలలో ప్రత్యేక తరగతులు కొనసాగుతున్న తీరుపై ఆరా తీశారు. క్రమ శిక్షణతో విద్యను అందుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో డిఎల్‌పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, న్యాల్‌కల్ పిహెచ్‌సి డాక్టర్ ఏ శ్వేతప్రియ, నాయకులు మఠం శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి
### -జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి

**పుల్కల్, జనవరి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో కొనసాగుతున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి పరిశీలించారు. శిబిరంలో రోగుల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్యులు అందిస్తున్న సేవలను అడగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంజుశ్రీజైపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని కండ్లతో సమమతమవుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పుల్కల్ మండల ఎంపిపి అధ్యక్షురాలు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ మధులత, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి, పిఎసిఎస్ డైరెక్టర్ మహేష్‌బాబు, వైద్యాధికారి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### సవ్యంగా సాగుతున్న కంటి వెలుగు శిబిరాలు
### -డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రిదేవి



పుల్కల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీరెడ్డి

**న్యాల్‌కల్, జనవరి 20, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో సవ్యంగా సాగుతున్నాయని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రిదేవి అన్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలు గు శిబిరాలను గాయత్రిదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరాల్లో రోగులకు వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. శిబారాల్లోని రోగులతో పలు విషయాలపై ఆరాతీసి అందుతున్న సేవలను అడగితెలుసుకున్నారు. జిల్లాలోని ఆయా గ్రామాల్లో కండ్ల సమస్యలతో సతమతమవుతున్న ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివెల్‌పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ప్రోగాం అధికారి భాస్కర్, క్వాలిటీ కంట్రోల్ అధికారి హైమావతి, న్యాల్‌కల్ పిహెచ్‌సి డాక్టర్ ఏ శ్వేతప్రియ, డాక్టర్ నృపెన్ చక్రవర్తి, వైద్య సిబ్బంది మల్కాపురం మల్లికార్జున్, శామల, మార్త తదితరులు పాల్గొన్నారు.



రుక్మాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఓ గాయాత్రి దేవి దృశ్యం



కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ఎంపిడిఓ మధులత

## కంటి పరీక్షలు చేయించుకున్న ఎంపిడిఓ

**పుల్కల్, జనవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. మండలంలోని గొంగ్లూర్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సందర్శించిన ఎంపిడిఓ మధులత తాను సైతం అంటూ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మధులత మాట్లాడుతూ కంటి పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, కంటి అద్దాలను ఉచితంగ అందించడం జరుగుతుందన్నారు. కండ్లు శరీరంలో ముఖ్యమైన బాగాలని, అందుకు కండ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధులత సూచించారు.

## కందిలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

**కంది, జనవరి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలో కంటి వెలుగు రెండవ విడత శిబిరం కొనసాగుతోంది. గ్రామంలోని పాత కందిలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. శిబిరానికి వచ్చిన రోగుల సౌకర్యార్థం ఫంక్షన్ హాల్‌లో తగు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వైద్య అధికారులు కంటి పరీక్షలు చేస్తూ అవసరమైన వారికి కంటి అద్దాలను అందచేస్తున్నారు.

## పేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే



కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని జహీరాబాద్ శాసన సభ్యులు కోనింటి మానిక్‌రావు అన్నారు. శుక్రవారం కోహిర్ మండలంలోని దిగ్వాల్, ఖానాపూర్, మానియర్‌పల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి పెద్దన్నలాగా ఆడప్లిలల పెళ్లిల కొరకు తల్లిదండ్రలకు ఇబ్బందులు కల్గకుండా పెళ్లిల ఖర్చు నిమిత్తం రూ.లక్ష 16లను మన ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి అన్ని వర్గాల వారికి ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు తేవడం జరిగిందని, రాష్ట్ర ప్రజల కష్టాలను తీరుస్తుం దన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు, నాయకులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోహీర్ మండల అధ్యక్షులు కె.నర్సింలు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవికిరణ్, మనియర్‌పల్లి సర్పంచ్ వెంకట్‌రాంరెడ్డి, దిగ్వాల్ ఎంపీటీసీ బక్కారెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, సుభాష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సంపత్, విఠల్‌రెడ్డి, రియాజ్, కిరణ్, వినోద్, రాములు, రాచయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీ ఉపాధ్యాయులకు ట్రైనింగ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 20, ప్రభాతవార్త:** మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో పార్కర్ హనీఫిన్ ఇండియా వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో నియమించిన వాలంటరీ ఉపాధ్యాయులకు మెడ్వాన్ కార్యాలయంలో శుక్రవారం ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిగామ, పోచారం, రామేశ్వరం, బండ వీకర్ సెక్షన్ కాలనీ, బచ్చుగూడెం, ఆరుట్ల, అయినోల్, కర్ధునూర్, చిన్న కంజర్ల, కోనంపేట్ గ్రామాల నుండి వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేత చేయడం ముఖ్య ఉద్దేశం, ప్రతి గ్రామంలోని పిల్లలందరూ ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోకి వెళ్లే విధంగా ప్రభుత్వం పాఠశాలలను మోడల్ స్కూల్ మాదిరిగా తీర్చిదిద్దెల చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డితో పాటు చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ మహజీబ్, మెడ్వాన్ కో-ఆర్డినేటర్ పి స్వప్న, ఎంఎ హాఫీజ్, చైల్డ్‌లైన్ కౌన్సిలర్ ప్రశాంతి, చైల్డ్‌లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న దృశ్యం



జీడిగడ్డా తండాలో కొనసాగుతున్న పాత పంటల జాతర ఉత్సవాలు

## కొనసాగుతున్న పాత పంటల జాతర ఉత్సవాలు

**జహీరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** దక్కన్ డేవలప్‌మెంట్ సొసైటీ డీడీఎస్ పస్తాపూర్ వారి ఆధ్వర్యంలో 23వ పాత పంటల జాతర కొనసాగుతుంది. ఈనెల 14వ తేదిన మొగుడంపల్లి లో ప్రారంభమైన పాత పంటల జాతర మండలంలో కొనసాగి శుక్రవారానికి జహీరాబాద్ మండలంలోకి ప్రవేశించింది. ఈ పాత పంటల జాతరను శుక్రవారం గ్రామ సర్పంచ్ కమ్లిబాయి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమ్లిబాయి మాట్లాడుతూ పాత పంటల ప్రాముఖ్యతను వివరించారు. రోజు రోజుకు అంతరించిపోతున్న పాత పంటలను కాపాడుకోని పాత పంటలను పండించాలని రైతులకు సూచించారు. చిరుధాన్యల వల్ల ఆరోగ్యం బాగుంటుందని చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ పాత పంటల జాతరను విక్షించేందుకుచ హైదరాబాద్‌లోని విద్యారణ్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ జాతరలో పాల్గొని పాత పంటల గురించి రైతులకు వివరించారు. గ్రామంలో పాత పంటల ప్రాముఖ్యతను తెలుపుతూ బండ్ల ఊరేగింపు కోలాటం తదితర సంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. డీడీఎస్ సంఘం సూపర్‌వైజర్ కె.విజయలక్ష్మి, డీడీఎస్ సిబ్బంది మంజుల, తుక్కమ్మ, నర్సమ్మ, కమలమ్మ, వినయ్‌కుమార్, జీడీ అడ్డ తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 11న జాతీయ లోక్ అదాలత్
### -జిల్లా ఎస్పీ యం రమణకుమార్



జిల్లా ఎస్పీ యం రమణకుమార్ సూచనలు చేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, జనవరి 20, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11వ తారీఖున జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లాఎస్పీ యం రమణకుమార్ సూచించారు. జాతీయ, రాష్ట్ర సేవాదికార సంస్థ ఉత్తర్వుల మేరరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఎస్పీ యం రమణకుమార్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంతరావులు హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి లీడ్ బ్యాంక్ మేనేజర్,ఆయా ప్రభుత్వ బ్యాంకుల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్, అసిస్టెంటన లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్, ఆయా బ్యాంక్‌ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భాష పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తించాలి



ఎం.ఈఓకు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

**జహీరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న భాషపండితులను కూడాపదోన్నతులు కల్పించాలని కోరుతూ జహీరాబాద్ డివిజన్‌లో పనిచేస్తున్న భాషా ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో భాష పండితులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి కూడా నేరవేర్చలేదని వారన్నారు. ఎల్పీలను ఎస్జీటీ స్థాయి అని చెబుతూ ఉన్నత పాఠశాలల్లో పనిచేయిస్తూ శ్రమదోపీడీకి గురిచేస్తున్నారని తమ ఆవేదనను వేలిబుచ్చారు. 2017లో ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు ఇంత వరకు నేరవేర్చలేదని ఉపాధ్యాయులు అన్నారు. లేని పక్షంలే రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న భాష పండిపతులు కలిసి 9,10 వ తరగతులను ఈ బోధించబోమని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జహీరాబాద్ ఎం.ఈ.ఒకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాషపండితులు తదితరులు పాల్గొన్నారు.

## కళలపై జాతీయ సదస్సు

**పటాన్‌చెరు, జనవరి 20, ప్రభాతవార్త:** లలిత కళలు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసే లక్ష్యంతో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అర్ సోషల్ సెస్సెన్ "ప్రదర్శనాత్మక భారతం" (పెర్ఫార్మేటివ్ ఇండియా) పేరిట ఈ నెల 27న ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహించనున్నది. ఈ విషయాన్ని లలిత కళలు విభాగం సమన్వయకర్త, సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ మెథిలి మారాట్ అనూప్ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రీ య విశ్వవిద్యాలయంలోని ఎస్ఎన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నృత్య విభాగం ప్రొఫెసర్, నటి డాక్టర్ అరుణ భిక్షు ముఖ్య వక్తగా పాల్గొంటారని తెలియజేశారు. ఐఐటీ బాంబేలోని భాష-సాహిత్య అధ్యయనాల విశ్రాంత ఆచార్యుడు, హిందుస్తానీ శాస్త్రీయ గాయకుడు డాక్టర్ మిలింద్ మల్షే మరో వక్తగా పాల్గొంటారన్నారు. "సమకాలీన కాలంలో ప్రదర్శనల సౌందర్యం, డిజిటల్ యుగంలో వాటి తీరుతె న్నులు" అనే అంశంపై నిర్వహించనున్న చర్చాగోష్టిలో ఐఐటి హైదరాబాద్‌లోని డిజైన్ విభాగానికి చెందిన డాక్టర్ దీపక్ జాన్ మాథ్యూ, కేరళకు చెందిన ప్రముఖ థియేటర్ ప్రాక్టీషనర్ ప్రొఫెసర్ చంద్ర దాసన్, సిలికాన్ ఆంధ్రా విశ్వవిద్యాలయం- ట్రిబుల్ ఐటీ హైదరాబాద్‌లోని సంగీత విభాగం అధ్యాపకులు డాక్టర్ టీకేఎల్ సరోజలు పాల్గొంటారని ఆమె వివరించారు. యునెస్కో గుర్తింపు పొందిన సాంప్రదాయ భారతీయ కళారూపం "కుటియాట్టం"ను సదస్సు ముగింపు సమయంలో ప్రదర్శిస్తారని డాక్టర్ మైథిలి తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 20 ప్రభాతవార్త:** అంబేద్కర్ పూలే వంటి మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజ్యంగ రక్షణ అనేది ప్రజలందరి బాధ్యతని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా కెవిపిఎస్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు ఎస్.చిరంజీవి, సామాజీక ఉద్యమ నాయకులు గాజుల పాడ్ సంతోష్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం తాలుకా అధ్యక్షులు కాన్సీరాం, అంబేద్కర్ ఫౌండేషన్ నిర్వాహకులు సంజీవ్‌కుమార్, రాజ్‌కుమార్, దేవదాసు, కెవిపిఎస్ జిల్లా నాయకులు నర్సాపూర్ డాక్టరు శంకర్, ప్రశాంత్, రమేష్, , జైపాల్, సాలమన్‌రాజు, నాగల్‌గిద్దా మండల ఎంపీపీ ఉపాధ్యక్షులు పండరియాదవ్ పాల్గొన్నారు.

## పెరుగుతున్న సంగారెడ్డి కార్గో సర్వీస్ ఆదాయం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 20, ప్రభాతవార్త:** సంగారెడ్డి డిపో టిఎస్ఆర్టిసి లాజిస్టిక్ సర్వీస్ యొక్క ఆదాయం జనవరి 19, 2023, గురువారం నాటి ఆదాయం 20,250 రూపాయలు వచ్చినందున సంగారెడ్డి ఆర్టీసీ లాజిస్టిక్ కార్యాలయం కార్గోలో ఉద్యోగస్తులు అందరూ కలిసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకోవడం జరిగింది. సంగారెడ్డి కార్గో దిన దినం ఆదాయాలు పెరుగుతుండడంతో సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ కార్గోలో పనిచేసే సిబ్బందికి అభినందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి కార్గో సర్వీస్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బస్వరాజ్ మాట్లాడుతూ రోజు రోజుకు కార్గో సర్వీసులు అభివృద్ధిచెందుతుందని, ఇకపై కూడ కార్గో సర్వీస్‌ను సంగారెడ్డి పట్టణంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కూడా సద్వినియోగంచేసుకోవాలన్నారు. కస్టమర్ల నుండి మద్దతుకూడా ఎక్కువుందన్నారు. ముందు ముందు కస్టమర్లు పెరిగి ఆదాయం ఎక్కువ రావాలని కార్గోలో పనిచేసే సిబ్బందికి తెలియజేశారు. సంగారెడ్డి డిపో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బస్వరాజ్, కౌంటర్ సిబ్బంది ఎం రవీందర్, మల్లికార్జున్, వీరేశం, ఔట్సోర్ సిబ్బంది ఎం రవికుమార్, చందు, వర్కర్స్ ప్రభాకర్, ఎల్లప్పలు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా
### శివస్వాములు పూజలు

సదాశివపేటలోని సంగమేశ్వర ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేస్తున్న శివస్వాములు, భక్తులు

## తాపీ మేస్త్రిల కోసం నువోకో నువో మేసన్

భారతీయ సిమెంట్ రంగంలో అప్రతిహతంగా దూసుకుపోతున్న సంస్థ నువోకో విస్టాస్ కార్ప్ లివిటెడ్. భారత దేశంలో ఐదో అతిపెద్ద సిమెంట్ కంపెనీ ఈస్ట్‌ఇండియా కంపెనీ టైమ్‌లో అతిపెద్ద సామర్థ్యం కంపెనీగా పేరు తెచ్చుకుంది. నువోకో విస్టాస్. భారతీయ నిర్మాణరంగంలో తనకంటూ ఒప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నువోకో సిమెంట్ రంగంలో పనిచేస్తున్న వారి అభ్యున్నతి కోసం ఎప్పుడు పాటుపడుతూనే ఉంటుంది. అందులో భాగంగా నిర్మాణాలు చేపట్టే తాపీ మేస్త్రీల కోసం నువో మేషన్ అనే నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతుంది.